# ఇఫ్తార్ విందులో పాల్గొన్న
# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట
- తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**భూపాలపల్లి,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశామని వార్షిక బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా శనివారం రోజున సాయంత్రం మహాదేవపూర్ లోని మసీదులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. మైనార్టీ మహిళలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సఫలం చేసేందుకు మైనార్టీలు కృషి చేయాలని మంత్రి సూచించారు. పదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మైనార్టీ కార్పొరేషన్, ఫైనాన్స్ ద్వారా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింసోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక గా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులు అందరూ బాగుండాలని ఉపవాసాలు ఉన్నారన్నారు. రంజాన్ మత సామరస్యానికి ప్రతీక అన్నారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.వేసవి ఎండల తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ నెల రోజుల ఉపవాస దీక్ష లు ముగి సాయన్నారు.మంత్రి శ్రీధర్ బాబు కు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు.ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, మాజీ ఎంపీపీ రాణి బాయి రామారావు,సింగిల్ విండో చైర్మెన్ చల్లా తిరుపతి రెడ్డి,మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్,విలాస్ రావ్, చీమల సందీప్,బాలాజీ,ఆకుతోట సుధాకర్,ఓన్న వంశవర్ధన్ రావు, ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## కాటారంలో సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్
# సెంటర్ ప్రారంభం

- బెట్టింగ్ యాప్స్‌కు పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి
- కాటారం డివిజన్‌లో శ్రీపాదరావు స్మారక కంటి ఆసుపత్రిని నెలకొల్పుతాం
- తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదివారం రోజున జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి ప్రారంభించారు.ఆధునిక సమాజంలో సీసీ కెమెరాలు పాత్ర ముఖ్య మైనదని, ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసులు, గృహాల లో సీసీ కెమెరాల వాడకం తప్పనిసరి అని అన్నారు.ముఖ్యంగా కాటారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కల్పిస్తూ ప్రతి పంచాయతీలో ప్రజల బాగసామ్యంతో సీసీ కెమెరా లను ఏర్పాటు చేసారు.100 పోలీసుల పని ఒక సీసీ కెమెరా చేయగలదని ప్రజలకు తెలియజేస్తూ కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధి లోనీ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.ఈ నేపథ్యం లో భాగంగా మండల కేంద్రంలో కాటారం పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశారు.కాటారం మండల కేంద్రంలో 63 కెమెరాలతో పెద్ద ఎత్తున 63 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మంథని మహదేవపూర్ వరంగల్ రహదారుల వెంట జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు, సంఘటనలు జరిగినా తెలుసు కునేందుకు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున రావు,సబ్ ఇన్ స్పెక్టర్ మ్యాక అభినవ్ ల ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా అందరికీ అవగాహన కల్పించి ప్రజల, వ్యాపారస్తుల భాగస్వామ్యంతో ఎలాంటి అపోహ లు లేకుండా నిర్వహణకు ఒక కమిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరా లను ఏర్పాటు చేసేందుకు కృషి చేశారు.ఉగాది పర్వదినాన ఆదివారం కాటారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బెట్టింగ్ యాప్స్ కు పాల్పడుతున్న వారి పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,కాటారం డీఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,మహాముత్తారం,కాటారం,మలహర్ ల సబ్ ఇన్ స్పెక్టర్ లు,సీసీ కెమెరాల నిర్వహణ కమిటీ సభ్యులు,సీసీ కెమెరాల కొరకు ఆర్థిక సహాయం చేసిన డోనర్స్,వ్యాపారస్తులు,గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొంటున్నారు.



# శ్రీ భక్తాంజనేయ దేవాలయంలో వైభవంగా ఉగాది వేడుకలు



**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది పురస్కరించు కొని ఆదివారం రోజున ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,నైవేద్యము ఉగాది పచ్చడి,భక్ష్యాలు స్వామి వారికి సమర్పించారు.అనంతరం ఆలయ పూజారి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు. సాయంత్రం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన పూజారి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేసారు.మొదటగా ఆలయ కమిటీ సభ్యులు పూజారికి సన్మానం చేసి,నూతన వస్త్రాలను అందజేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పంచాంగ శ్రవణం కార్య క్రమాన్ని తిలకించి,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ పూజారులు,గ్రామ ప్రజలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**భూపాలపల్లి,మార్చి 30 నవభూమి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొంపెల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన మసీదులో ముస్లిం సోదరులకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.అనంతరం అయిలి మారుతి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో కఠోరమైన ఉపవాస దీక్షలో ఉండి వారు చేస్తున్న భక్తి శ్రద్ధలు చాలా గొప్ప వాని వారి కుటుంబాలు ఆరోగ్యపరంగా వ్యాపార పరంగా ఉద్యోగపరంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆ అల్లాను మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్,మర్రి కృష్ణ మూర్తి,బి శ్రీనివాస్,కొంపెల్లి గ్రామ ముస్లిం సోదరులు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**పాలకుర్తి నవభూమి మార్చి 31** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో.. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య స్పందించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా..మృతుడు గాదెపాక లచ్చయ్య కుటుంబానికి...మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ కి చెందిన గాదెపాక లచ్చయ్య అనారోగ్యంతో ఈ నెల 21వ తేదీన మృతి చెందగా,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ఆదివారం లచ్చయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని,బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి క్వింటా బియ్యం అందించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు రమేష్, సునీత, మల్లేష్, అంజమ్మ, శ్రీధర్, శ్రీకాంత్, రాజీవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం,కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్,గోళ్ళూరి సురేష్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,బెట్టింగులపై
# ఉక్కు పాదం మోపాలి

- తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ఏప్రిల్ 13 న శ్రీపాద వర్ధంతి నాడు ఐ హాస్పిటల్ ప్రారంభం
- ఉగాది కానుకగా కాటారం ప్రాంతానికి పరిశ్రమలు తీసుకు వస్తా





**కాటారం,మార్చి 30 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదక ద్రవ్యాల నిరోధం,బెట్టింగ్ ఆప్ ల వ్యవహారంపై ఉక్కు పాదం మోపాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ఉగాది పండుగ రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ లో దాతల సహకారం తో 15 లక్షల రూపాయల వ్యయంతో, జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా 63 సీసీ కెమెరాలతో అనుసంధానం చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హోంశాఖ బాధ్యత లను నిర్వర్తిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తాను మాట్లాడడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపడానికి, క్రింది స్థాయి హోంగార్డు, కానిస్టేబుల్ నుంచి మొదలుకొని ఎస్పీ స్థాయి వరకు అంకితభావంతో పనిచేయాలని కోరారు. మాదక ద్రవ్యంకు అలవాటు పడిన వారిని, ప్రోత్సాహం చేస్తున్న వారిని ఉపేక్షించేది లేదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా ఆదేశించారు. కొంతమంది యువతరం తెలుసో, తెలియక కొన్ని ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, సమాజానికి విఘాతం కలుగు తుందని అన్నారు. డ్రగ్స్ ను సోషల్ ఏవిల్ గా పేర్కొన్నారు.వాటిని నియంత్రించాల్సిన బాధ్యత మన పైన కూడా ఉందని, యువతరాన్ని సరైన నడక నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అదేవిధంగా బెట్టింగ్ యాప్ లో యువతతో పాటు కొంత మంది పెద్దలు సైతం పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నారని, ఆత్మహత్య లకు పాల్పడుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరు సీరియస్ గా తీసుకొని నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.బెట్టింగ్ యాప్ లను పురమాయించినా, ప్రోత్సహించినా, ఏదో ఒకచోట ఆడినా, వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను అరి కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.డ్రగ్స్,బెట్టింగ్ ఆప్ లపై సామాజిక దృక్పథంతో పోరాటం చేస్తున్న కార్యకర్తల సమాచారానికి పోలీసు యంత్రాంగం స్పందించాలని సూచించారు.సెల్ ఫోన్ వాడకం ఇతరత్రా దుష్ప్రభావాలకు కారణం అవుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని పేర్కొన్నారు .ఏప్రిల్ 13 న శ్రీపాద ఐ హాస్పిటల్ ప్రారంభం చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.తన తండ్రి తమ స్వగ్రామమైన ధన్వాడ నుంచి సర్పంచ్ గా రాజకీయ ఆరంగటం చేసి, అసెంబ్లీ స్పీకర్ స్థాయికి ఎదిగారని, తన తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు. నేటికీ ప్రజల మధ్య చిరస్థాయిగా నిలిచిన దుద్దిల్ల శ్రీపాద రావు స్మారకార్థం ఏప్రిల్ 13 న శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నామని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. వచ్చే నెల 6 నుంచి 13 వరకు ఊరూరా శిబిరాలు నిర్వహించి, అర్హులైన వారికి కంటి పరీక్షలు చేసి, ఉచితంగా అద్దాలతో పాటు శస్త్ర చికిత్సలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కాటారం ప్రాంతంలో స్థలాన్ని ఏర్పాటు చేసుకొని శాశ్వత భవన నిర్మాణం తో ఐ హాస్పిటల్ ను నిర్వహిస్తామని అన్నారు. ఉగాది కానుకగా కాటారం కు పరిశ్రమలు తీసుకొస్తానని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పండుగ కానుకగా కాటారం ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్ప బోతున్నామని ఐటి, పరిశ్రమలు మంత్రి శ్రీధర్ బాబు హర్షధనాల మధ్య వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాటారం, మహాదేవపూర్, పలిమల, మహాముత్తారం, మల్హర్ మండలాలకు ముఖ్య కూడలిగా ఉన్న కాటారంలో రాబోయే రోజుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.కాళేశ్వరం నుంచి నగరాలకు వెళుతున్న ఇసుక లారీల వల్ల ఎక్కడ ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు యంత్రాంగానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు ఇచ్చారు. ట్రాఫిక్ ను క్రమ బద్ధీకరించాలని, లారీలకు పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసు కోవాలని, మైనింగ్ శాఖ అధికారులతో సమన్వయంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.న్యాయాన్ని బేరీజు వేసుకోండి అని పోలీస్ సిబ్బందిని కోరారు.ప్రజలందరూ శాంతి భద్రతల విషయంలో సహకరించాలని, పోలీసు యంత్రాంగానికి ప్రభుత్వానికి సమన్వయంగా వ్యవహరించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.సమస్యాత్మక ప్రాంతమైన నేపథ్యంలో పోలీసులు తమ ఉద్యోగ ధర్మాన్ని కత్తి మీద సాములా పనిచేస్తున్నారని అన్నారు.తాను కానీ ఇంకెవరైనా ఫోన్లు చేసినా న్యాయం ఉంటే పని చేయండని సూచించారు.న్యాయాన్ని బేరీజు వేసుకొని నడవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రభాకర్,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి,సిఐ నాగార్జున రావు,సీసీ కెమెరాల నిర్వహణ కమిటీ సభ్యులు కలికోట శ్రీనివాస్,కవ్వాల శేఖర్, ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.ఆరోగ్య రీత్యా హాజరు కాలేక పోయిన ఎస్ఐ అభినవ్ సేవలను పలువురు అభినందించారు

# లక్ష్మీ దేవర ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ దేవర దేవాలయంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది పురస్కరించుకొని ఆదివారం రోజున ఉదయం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,నైవేద్యము ఉగాది పచ్చడి, బూరెలు అమ్మవారికి సమర్పించారు.అనంతరం ఆలయ పూజారి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో చీమల బాపు,పుల్లూరి శ్రీనివాస్,పసుల శంకర్,తొట్ల శ్రీశైలం, సింగన బాపు,తోట బాపు,చీమల రాజు,తొట్ల బాపు,ములకల సంతోష్,మాచర్ల రాజయ్య, పల్నాటి రాజయ్య,లక్ష్మీ దేవర పూజారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం రోజున శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాల తో,ఆయురారోగ్యాలతో, అష్టా ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆ స్వామి వారిని కోరుకున్నారు.తదుపరి ఆలయ పూజారులు మంత్రి శ్రీధర్ బాబు కు,వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేసారు.ఆలయ పూజారులు మంత్రి శ్రీధర్ బాబు కు శాలువాతో ఘనంగా సన్మానం చేసి,ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వ్యవసాయ క్షేత్రం లో ఎడ్లను అలంకరించి పూజ చేసి స్వయాన దుక్కి దున్నారు.శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఆవుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఆలయ పూజారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లూరి నాగేశ్వర్‌కు రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం


**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన కవి రచయిత గాయకులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో శిక్షకులుగా పనిచేస్తున్న పుల్లూరి నాగేశ్వర్ కు శ్రీ వివేకానంద సేవ సమితి భూపాలపల్లి జిల్లా వారు సంగీత సాహిత్య ఆధ్యాత్మిక రంగంలో విషిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ఈ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారం -2025 ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రేందంలోని పుష్ప గ్రాండ్ పంక్షన్ హాల్ జరిగిన ఉగాది పురస్కార వేడుకల్లో ప్రధానం చేసారు.ఈ సత్ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ,ఎన్ఎస్ఆర్ విద్యా సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు,చలన చిత్ర హాస్య నటుడు ఆర్ఎస్ నందా,శ్రీ వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ కవి రచయిత తెలుగు అధ్యాపకులు కొలుగూరి సంజీవరావు,సాహితీ మిత్రులు ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడంఆనందంగా ఉందని అవార్డు గ్రహీత నాగేశ్వర్ రావు అన్నారు. పుల్లూరి నాగేశ్వర్ ను పలువురు అభినందించారు.



### విశ్వజనీన విద్యకు ఉరితాడు: హెచ్‌సీయూ భూములు

# వేలంపై టీపీటీఎఫ్ ఆందోళన

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని విరమించుకోవాలి
- ఇప్పుడు అదే భూములను వేలానికి పెట్టడం విడ్డూరం
- విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం
- టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్





**మహబూబాబాద్ టౌన్ మార్చి 31, నవభూమి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కి చెందిన 400 ఎకరాల భూములను వేలం వేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ వేలం విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ చేయడమే కాకుండా సామాజిక సంక్షోభాన్ని సృష్టిస్తుందని, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూముల వేలాన్ని అడ్డుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే భూములను వేలానికి పెట్టడం విడ్డూరంగా ఉందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని, ఈ విధానాన్ని ఖండిస్తున్నామని బలాస్టి రమేష్ అన్నారు. విద్యార్థులపై పోలీసుల దాడిని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు.విద్యా సంస్థల పరిరక్షణకు పిలుపు: 1974 అక్టోబర్ 2న స్థాపితమైన హెచ్‌సీయూ, నాణ్యమైన విద్య, జాతీయ సమైక్యత, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచిందని బలాస్టి రమేష్ గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ భూములను కేటాయించాయి. కానీ ఈనాటి ప్రభుత్వం వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూడటం సరికాదు. ప్రభుత్వ భూములను వేలం వేసే విధానాన్ని విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.భవిష్యత్ ప్రమాదాలపై హెచ్చరిక:మారుతున్న సామాజిక అవసరాల దృష్ట్యా నూతన కోర్సులు పెరుగుతున్న తరుణంలో, ఈ భూములను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం వల్ల రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యా రంగంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం కష్టతరమవుతుందని హెచ్చరించారు. ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్య. విద్యా సంస్థల స్వయం పరిపాలనను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఐక్య పోరాటానికి పిలుపు: ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడానికి ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడాలని బలాస్టి రమేష్ కోరారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఇది కీలక సమయం. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళనలు చేయకుండా అడ్డుకోవడం అనైతికంమని ఆయన విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, లింగారెడ్డి, వై. యాకయ్య, కదిరె ప్రభాకర్, సజ్జనం విద్యాసాగర్, నాయకులు ఏ. గోవర్ధన్, పి. రమేష్, గంధసిరి మురళి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీలక్ష్మీనరసింహస్వామిని

# దర్శించుకొన్న కాంగ్రెస్ నాయకులు

- బ్రహ్మోత్సవాల నిర్వహణ అభివృద్ధి పనుల గురించి అరా తీసిన నాయకులు

**మంగపేట, మార్చి 31(నవభూమి ):**మే నెలలో పది రోజుల పాటు జరిగే హేమాచల శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల పై మంత్రి సీతక్క దృష్టి సారించి గుట్ట పై భక్తుల సౌకర్యార్థం చేయవలసిన ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పై ఆరా తీశారు. ఈ క్రమంలోనే సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, సీనియర్ నాయకుడు వల్లెపల్లి శివయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం సోమవారం హేమాచలాన్ని సందర్శించి దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు, అర్చకుల నుండి వివరాలను సేకరించారు. మే నెలలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి గుట్ట పై వసతులు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాల పై తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు, సౌకర్యాల పై మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించనున్నట్లు నాయకులు తెలిపారు.అనంతరం నాయకులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, జిల్లా కార్యదర్శి పూజారి సమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయతుల్లా, సింగల్ విండో డైరెక్టర్ గంటా సునీత రామారావు, సీనియర్ నాయకులు నాసిరెడ్డి సాంబశివ రెడ్డి, సున్నం ఆనందం, వెంగల బుచ్చిరెడ్డి, గంగినేని శేషగిరి, తుమ్మల ముఖర్జీ, బోనుగు హనుమంతరావు, గడ్డం చిరంజీవి, ఎర్రం గారి సురేష్, నిమ్మల రాంబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య



**పాలకుర్తి నవభూమి మార్చి 30** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో..మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య స్పందించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా..మృతుడు గాదెపాక లచ్చయ్య కుటుంబానికి...మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ కి చెందిన గాదెపాక లచ్చయ్య అనారోగ్యంతో ఈ నెల 21వ తేదీన మృతి చెందగా,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ఆదివారం లచ్చయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని,బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి క్వింటా బియ్యం అందించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు రమేష్, సునీత, మల్లేష్, అంజమ్మ, శ్రీధర్, శ్రీకాంత్, రాజీవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం,కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్,గోళ్ళూరి సురేష్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం పాలకుర్తి బస్టాండుకు మైక్ సెట్ బహుకరణ

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంటా రవీందర్




**పాలకుర్తి నవభూమి మార్చి 30** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్‌కు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ప్రయాణికుల సౌకర్యార్థం,ప్రయాణికులకు బస్సు వేళలు, బస్సులు ఎటువైపు వెళ్తాయో తెలియజేయడానికి మైక్ సెట్ అవసరమని కంట్రోలర్ కోరగానే సోమవారం మైక్ సెట్ అందించారు.ఈ సందర్భంగా కంట్రోలర్ మాట్లాడుతూ..మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంటా రవీందర్,నెల క్రితం ఐదు ఫ్యాన్లు, ట్యూబులు, ప్రయాణికులు కూర్చోవడానికి ఎనిమిది బెంచీలు కూడా అందించారని ఈ సౌకర్యాల ఏర్పాటుతో ప్రయాణికులు సంతోషిస్తున్నారని కంట్రోలర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లింగారెడ్డి, మహాత్మా హెల్పింగ్ హాండ్ సభ్యులు పోతుగంటి నర్సయ్య, తండ మల్లయ్య, దోపతి రాంరెడ్డి, శీల లింగయ్య, సురేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని సన్మానించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**మహాముత్తారం మార్చి30 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిగారు స్పందిస్తూ మహాముత్తారం మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసినట్లు రాజు తెలిపారు.



## మత సామరస్యాలకు ప్రతీక

# రంజాన్ పండుగ -ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**రాయపర్తి మార్చి 31( నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపినబి గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీరాజేందర్ రెడ్డి వర్ధన్నపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మరియు మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన కుటుంబ ఆతిథ్య విందులో పాల్గొన్నారు,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,పూల మాల లు,శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిపవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ఈరోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రేడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు,ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామ్రాస్యం వెలువరిస్తూ ఉంటాయాన్ని,తెలంగాణ రాష్ట్ర



మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మైనారిటీ సోదరులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం - యువతకు ఆర్థిక

# స్వావలంబన దిశగా ముందడుగు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 31, నవభూమి ప్రతినిధి:** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునేలా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ పథకం కింద రుణాలపై రాయితీలు ఇలా ఉంటాయని ఆయన వివరించారు: 50 వేల రూపాయల లోపు రుణాలకు 100 శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణాలకు 90 శాతం మాఫీ, లక్ష నుంచి 2 లక్షల రూపాయల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ. రాయితీ తర్వాత మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందజేస్తారు. ఈ పథకం ఒక కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1.50 లక్షల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అర్హులు దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలను మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో సమర్పించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశి రామ్ నాయక్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, పరిశ్రమల శాఖ జీఎం శ్రీమన్నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రంజాన్ వేడుకలలో- ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 31 (నవభూమి)** నెలరోజు ఉపవాస దీక్ష తో పవిత్ర రంజాన్ జరుపుకుంటున్న రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల మైనార్టీ యువ నాయకుడు ఎస్కే రఫిక్ ఇంటికి ఈరోజు వారి ఆహ్వానం మేరకు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఎస్కే రఫిక్ ఇంటికి వచ్చి తన అభిమాని అయిన ఎస్.కె రఫీ యొక్క కుటుంబాన్ని సంతోషంగా పలికించి వారిని సుఖసంతోషాలతోటి అల్లా ఉంచాలని కోరుకొని కాసేపు కుటుంబ సభ్యులతోటి ఆప్యాయంగా పలకరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు అఫ్రోస్ ఖాన్, ఎండి అంజాత్, ఫయాజ్, ఫెరోస్ ఖాన్, ఎండి మహమ్మద్ ,ఎండి రఫీ ఎండి రియాజ్, ఎండి మహమ్మద్, కాంగ్రెస్ యువ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది

## ఫ్రెండ్స్ పరపతి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన వర్ధన్నపేట ఏసిపి

### వర్ధన్నపేట ఏసిపి అంబాటి నర్సయ్య




**పాలకుర్తి నవభూమి మార్చి 31** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో ఫ్రెండ్స్ పరపతి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన వర్ధన్నపేట ఏసిపి పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ లు సోమవారం ప్రారంభోత్సవం చేశారు.అనంతరం పోతన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసీపి అంబాటి నర్సయ్య మాట్లాడుతూ..యువత కలిసికట్టుగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేవై మంచి పనులు చేయాలని, ఇంత చక్కటి ఆలోచనతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ పరపతి సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ పరపతి సంఘం సభ్యులు జంపాల రాజు, పెంతల సోమన్న, జి రవి, పి అశోక్, ఏ అశోక్, డి అశోక్, బి పరశు రాములు, ఎన్ బీమ, ఏ రవి, జే సంపత్, డి నరేష్, కే సురేష్, డి ఉపేందర్, బి మల్లేష్, జి శ్రీనివాస్, బి మదన్, బి అశోక్ గ్రామస్తులు ఎం ప్రశాంత్, ఆర్ సోమేశ్వర్, ఎం బుజెంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏండి బషీర్ ఇంటికీ తేనీటి విందుకు ఐటీ శాఖ మంత్రి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై ముస్లిం మైనారిటీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో కటోర ఉపవాస దీక్షలు చేశారని,రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి చౌరస్తాలో మైనార్టీ ముస్లిం సోదరులతో కలిసి ముస్లిం సోదరులకు అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి మండల కేంద్రంలో రంజాన్ పర్వాదినాన ప్రత్యేక ప్రార్థనలలో ఎర్రబెల్లి దయాకర్ రావు







**రాయపర్తి మార్చి 31 (నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలోని మసీద్ గడ్డ లో నెలరోజుల భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరసోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి దయాకర్ రావు రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయి.తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోంది.ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు







**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇటీవల మరణించిగా పలు కుటుంబాలను సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు.వివరాల్లోకి వెళితే ధన్వాడ మాజీ ఎంపీటీసీ బోడ మమత తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అలాగే భీముని సత్తక్క,అడ్డూరి రాజేశ్వరి,కోరు కొప్పుల సమ్మక్క ల కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

### యువతీ యువకుల ఉపాధి కోసమే

# రాజీవ్ యువ వికాసం

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు
- కుల గణన ద్వారా బలహీన వర్గాలకు రిజర్వేషన్

**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు 80 శాతం సబ్సిడీతో రుణము ఆర్థిక సహాయం అందించేందుకు రాజీవ్ యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మంత్రి శ్రీధర్ బాబు స్వగృహం ధన్వాడ గ్రామంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముస్లిం సోదరులకు మంత్రి శ్రీధర్ బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.గత పదేళ్లలో మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో దేశంలోనే మొదటిసారిగా కులగనన సర్వే చేసి బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తమ ప్రభుత్వందే అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బలహీన వర్గాల సంక్షేమం కోసం రిజర్వేషన్లు కల్పించామన్నారు.గత పది ఏళ్ల లో బీసీ కార్పొరేషన్ నిర్వీర్యమైపోయిందని ఎలాంటి నిధులు రాక సంక్షేమం కుంటుపడిందని శ్రీధర్ బాబు ఆరోపించారు. రాజీవ్ యువశక్తి ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ఏప్రిల్ నెల ఐదో తేదీ లోపు దరఖాస్తులు తీసుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సబ్సిడీతో రుణాలు ఇవ్వనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో





కాంగ్రెస్ నాయకులు పంతకాని సమ్మయ్య,లింగమల్ల దుర్గయ్య,వోన్న వంశ వర్ధన్ రావ్,విలాస్ రావ్,చీమల సందీప్,చీటూరి మహేష్ గౌడ్, పిళ్ళమరి రమేష్,తెప్పెల దేవేందర్ రెడ్డి,సి తిరుపతి,రాజువీరు,గడ్డం కొమరయ్య,అంగజాల అశోక్ మండలం లోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందమే పండుగ.. ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**మహాదేవపూర్/మహాముత్తారం మార్చి30 నవభూమి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల పిరమిడ్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా సభ్యులంతా కలిసి సామూహిక ధ్యానం చేశారు. ప్రతి మనిషి ప్రతి రోజు ధ్యానం చేయాలన్నారు. మనిషి జీవితాన్ని తెలుసుకోవడానికి ధ్యానం తాళం చెవిలాంటిది అన్నారు. మనిషి ఎప్పుడు ఆనందంగా ఉంటే అప్పుడే పండగ అని ఆనందంగా ఉండడానికి ప్రయత్నించాలన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రోజుకు రెండుసార్లు ధ్యానం చేయాలని, తద్వారా మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పిరమిడ్ సొసైటీ అధ్యక్షురాలు బుస్స సునీత, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, వేల్పుల చంద్రమౌళి, సామ్రాజ్యం, కనకలక్ష్మి, రేఖ, వనజ, గీత, పద్మజ,లావణ్య, సునీత, రాజ్యలక్ష్మి ,రమ,కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లెలో వైభవంగా పంచాంగ శ్రవణం

### నూతన సంవత్సరంలో శుభాలు,అశుభాలను క్లుప్తంగా వివరించిన పూజారి నాగరాజు శర్మ

**కాటారం,మార్చి 31 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఎర్రగుంట పల్లె లోని శ్రీ ఎర్రమ్మ దేవాలయంలో తేదీ. 30/3/2025 ఆదివారం రోజున నూతన తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పూజారి నాగరాజు శర్మ ఆద్వర్యంలో విశ్వావసు నామ సంవత్సరంలో శుభ అశుభ ఫలితాలు తెలుసుకోవడానికి పురోహితుడు మాడుగుల నాగరాజు శర్మ పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.పంచాంగ శ్రవణం సాయంత్రం 6:30 నిమిషాలకు ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు కొనసాగింది.వచ్చిన భక్తులకు ఆలయ పూజారి మాడుగుల నాగరాజు శర్మ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి,ఉగాది పచ్చడి,సిరా ప్రసాదం, పులిహోర ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఎర్రగుంటపల్లి,గారెపల్లి, ఇప్పలగూడెం,సబ్ స్టేషన్ పల్లె ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు తోట జనార్ధన్,బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా నాయకులు జక్కు రాకేష్, చీమల రాజు, కోట్టే శంకరయ్య,గుర్రాల నరసింహులు గ్రామ ప్రజలు,యువకులు,మహిళ లు తదితరులు పాల్గొన్నారు.





## యునివర్శిటీ భూములను వేలం వేయడం ఆపాలి




**హనుమకొండ నవభూమి** : కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూమిని వేలం వేయడం ఆపాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ రెండో గేట్ వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపాలని, విద్యార్థులపై లాఠీచార్జిని నిరశిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ భూములను వేలం వేస్తూ కార్పొరేటు సంస్థలకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరించద్దని, నిరసన తెలిపే హక్కును క్కిపడేసే ప్రయత్నం చేస్తుందని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం సమంజసం కాదన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన ప్రభుత్వం, అలా చేయకుండా భూములను అమ్మే ప్రయత్నం చేస్తుందన్నారు. భవిష్యత్తు విద్యార్థుల కోసం ఉపయోగపడే విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని, జేసీబీలను వెనక్కి పంపాలని శాంతియూత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, డివైఎఫ్ఐ నాయకులు వేలు సన్నీ, రమణారెడ్డి, రమేష్, శ్రీకాంత్, చంటి పాల్గొన్నారు.

## రేపటి కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ప్రారంభం వాయిదా.. మళ్లీ ఎప్పుడంటే..!

**నవభూమి** రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ప్రారంభం వాయిదా పడింది. ఏప్రిల్ 1వ తేదీకి బదులు 3వ తేదీన ప్రారంభించాలని ఎక్సైజ్ అధికారులు తాజాగా నిర్ణయం తీసుకున్నారు. దీంతో బుధవారం నాడు హైదరాబాద్‌లో 13, వరంగల్ అర్బన్‌లో ఒక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానున్నాయి.హైదరాబాద్, రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్‌లో 13, వరంగల్ రూరల్‌లో ఒక కొత్త ఎక్సైజ్ స్టేషన్లు ఏప్రిల్ 1వ తేదీన ప్రారంభం కావాల్సి ఉంది. కానీ జీహెచ్ఎంసీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నేపథ్యంలో రేపు ప్రారంభం కావాల్సిన కొత్త ఎక్సైజ్ స్టేషన్ల ప్రారంభం వాయిదా పడినట్లు సమాచారం. జీహెచ్ఎంసీలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో అనుమతులు తీసుకున్న అనంతరం ఏప్రిల్ 3వ తేదీన కొత్త పోలీస్ స్టేషన్ల ప్రారంభానికి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి డివిజన్‌లోని గండిపేట కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను, సంగారెడ్డి పరిధిలో అమీన్‌పురా పోలీస్ స్టేషన్లను ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లితో పాటు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ఎం రిజ్వి, ఎక్సైజ్ కమిషనర్ చేవూరు హరికిరణ్, ఎక్సైజ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మిగిలిన ఎక్సైజ్ స్టేషన్లను ఆయా ప్రాంతాల్లోని అధికారుల ప్రారంభించనున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అనుమతులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం 2020లోనే 14 కొత్త ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి, వీటి కోసం సూపర్ న్యూమరీ పోస్టులు క్రియేట్ చేసి, సిబ్బందిని సైతం కేటాయించింది. వీటి ప్రారంభానికి ఎన్నికల కోడ్ అడ్డంరావడం, ప్రభుత్వం మారడంతో 15నెలల సమయం పట్టింది. ఈ క్రమంలో ఎక్సైజ్‌శాఖ ఆమోదముద్ర వేయడంతో రేపు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించాలని నిర్ణయించారు. కానీ ఈలోపు జీహెచ్ఎంసీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ రావడంతో మరోసారి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు 3వ తేదీకి వాయిదా పడింది. అలాగే కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని ఆదేశించడంతో అద్దె భవనాల గుర్తింపు దాదాపు పూర్తయింది. ప్రతీ కొత్త ఎక్సైజ్‌పోలీస్‌స్టేషన్‌కు ఇద్దరు కానిస్టేబుళ్లను కేటాయించారు.

## వరంగల్ జిల్లాలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**వరంగల్ నవభూమి :** ముస్లిముల పవిత్ర రంజాన్ పండుగను ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మసీదులు, ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వేల సంఖ్యలో పాల్గొన్నారు. నమాజు అనంతరం స్నేహితులు, బంధుమిత్రులు ఆలింగనాలు చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.పెద్దమ్మ గడ్డ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం మత పెద్దలు పున్నేల్ లో మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఉస్మాన్ అలీకి రంజాన్ శుభాకాంక్షలు తెలుపున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బొక్కలగడ్డ ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు

## ఢిల్లీ ధర్నాకు బయలుదేరిన బీసీ సంఘాలు

**కాజీపేట, నవభూమి :** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఏప్రిల్ 2న జరిగే ధర్నాకు కాజీపేట రైల్వే జంక్షన్ నుంచి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బృందం ప్రతినిధులు, వివిధ బీసీ సంఘాల నేతలు రైలులో సోమవారం వేరువేరుగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ వీరస్వామి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ వేర్వేరుగా మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ ను కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శాసనసభలో బిల్లును ఆమోదించిందన్నారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ పెంపునకు సుప్రీంకోర్టు పరిధి నుండి మినహాయించి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాలన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పార్ల మెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో కొలిపాక ప్రకాష్, రాజ గోవింద్ ఉపేందర్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, తమ్మల శోభారాణి బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, దూలం సిద్దయ్య, వేణు, దేగల శ్రీనివాస్, చంద్రశేఖర్, మహేందర్, నాగరాజు, సరళ, ప్రమోద, సుగుణ తదితరులు ఉన్నారు.

## గ్రూప్-1 అధికారిగా ఎంపికైన తోట సోని



**హనుమకొండ నవభూమి :** హనుమకొండ టైలర్స్??స్ట్రీట్‌కు చెందిన తోట దామోదర్-జ్యోతిల కుమార్తె తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన గ్రూప్-1 జనరల్ ర్యాంకుల జాబితాలో తోట సోనికి రాష్ట్రస్థాయిలో 203వ ర్యాంకు, మల్టీజోన్ స్థాయిలో 93వ ర్యాంకు సాధించింది. తల్లిదండ్రుల ప్రోద్బలంతో ప్రతిష్టాత్మకమైన ఢిల్లీలోని జేఎన్‌యూలో ఇంటర్నేషనల్ రిలేషన్స్??లో పీజీ పూర్తి చేసింది. అప్పటి నుంచి సివిల్స్??ప్రిపరేషన్‌లో ఉంటూ తెలంగాణలో టీజీపీఎస్సీ గ్రూప్స్?కు కూడా ప్రిపేర్ అయింది. ఈ క్రమంలో గ్రూప్-4లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం శాయంపేట ఎంజేపీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఇటీవల ప్రకటించిన గ్రూప్-2లో కూడా జోనల్‌స్థాయిలో 3వ ర్యాంకు, గ్రూప్-3 లో ఉద్యోగ అర్హత సాధించింది. జిల్లాలోని నడికుడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన వీరు టైలర్స్??స్ట్రీట్‌లో చిన్న బియ్యం వ్యాపారం షాపు నిర్వహిస్తున్నట్లు తోట దామోదర్ తెలిపారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికై జిల్లాలో ఉత్తమ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు సాధించిన తోట సోనిని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.